


- ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో డేంజర్ బెల్స్
- ప్రచండ భానుడి.. చండ్ర నిప్పులు..
- ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ..
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

11లో

## జొన్న లాపతిని 16 పశువులు మృతి



బజార్‌హత్నూర్ మండలంలోని బుర్కపల్లి గ్రామంలో పశువుల మంద బుర్కపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో హైడ్రోజన్ సైనైడ్ జొన్న ల్యాప తినడంతో వల్ల 16 పశువులు మృతి చెందాయి. మరో నలభై పశువుల పరిస్థితి విషమంగా మారింది.


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శనివారం | 3 మే 2025 | 12 పేజీలు






- గొర్రెల స్కాంలో ఏసీబీ దూకుడు
- ప్రధాన నిందితుడు మొయినుద్దీన్ అరెస్ట్
- దళారి మొయినుద్దీన్ నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ లోకేశ్వరం మండల వాసి
- నిందితుడి నుంచి కీలక సమాచారం, ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు..
- మారుమూల గ్రామం నుంచి కోట్లకు పడగలెత్తిన మొయినుద్దీన్ సామ్రాజ్యం..
- మాజీ మంత్రి పీఏతో సంబంధాలు..
- నిర్మల్‌కు రానున్న ఏసీబీ అధికారులు
- సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ
- గొర్రెల పంపిణీలో చేతి వాటం ప్రదర్శించిన కొంత మంది అధికారులు
- గొర్రెల స్కాంపై ఇటీవల 'ప్రభాత సమాచారం'లో కథనాలు..

6లో



# గొర్రెల స్కామ్‌పై కదులుతున్న డొంక

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

గొర్రెల స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ-1 నిందితుడు మొయినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ గొర్రెల పంపిణీ పథకంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని తేలడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విచారణను ఏసీబీ అధికారులకు అప్పగించింది. ఈ కేసులో ఇప్పటి వరకు 17 మందిని అరెస్ట్ చేయగా శుక్రవారం మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. మొయినుద్దీన్ నిర్మల్ జిల్లా భైంసా డివిజన్‌లోని లోకేశ్వరం మండలానికి చెందినవాడు కావడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. కాగా ఈ కేసు నమోదైన వెంటనే మొయినుద్దీన్ తన కుమారుడు ఇక్రాముద్దీన్ కలిసి దుబాయ్ పారిపోయాడు. కేసు నమోదు అయినప్పటి నుంచీ మొయినుద్దీన్, ఆయన కుమారుడు ఇక్రాముద్దీన్ పరారీలోనే ఉన్నారు. ఇద్దరి పాస్‌పోర్టులను అధికారులు ఇప్పటికే ఇన్వొండ్ చేశారు. వీరిద్దరూ 'లోలోన దిలైవ్' అనే సంస్థ పేరుతో దళారి వ్యవహారాన్ని నడుపుతూ ప్రభుత్వ పథకాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. చాలా రోజుల తర్వాత శుక్రవారం దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకొని నేరుగా ఏసీబీ కార్యాలయానికి తరలించారు. మొయినుద్దీన్ అరెస్టుతో గొర్రెల పంపిణీలో చేతివాటం ప్రదర్శించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.



గొర్రెలను మింగిన అనకొండలు..

స్కీమ్ కాదు స్కామ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గొర్రెల స్కామ్‌పై 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనం




# మంత్రి యోగమెవరికో?

- కేబినెట్ విస్తరణకు రెడీ ■ రెండుమూడు రోజుల్లో ప్రకటన ■ వెంటనే ప్రమాణస్వీకారం
- ఢిల్లీలో సీఎం రేవంత్ బిజిబిజీ ■ సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు
- విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చలు ■ జాబితాలో వివేక్, ప్రేంసాగర్ రావు పేర్లు..

కేబినెట్ విస్తరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఉగాదికి విస్తరణ జరుగుతుందని ప్రచారం జరిగినా చివరి నిమిషంలో వాయిదా పడింది. తాజాగా శుక్రవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడంతో మంత్రివర్గ విస్తరణపై మళ్లీ చర్చ మొదలైంది. కేబినెట్‌లో ఇప్పటి వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చోటు దక్కలేదు.. దీంతో ఉమ్మడి జిల్లాలోని వివిధ సామాజికవర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుతో పాటు ఎమ్మెల్యే వివేక్ పేరు వినిపిస్తోంది. ఇటీవల ప్రేంసాగర్ రావు తనకు మంత్రి పదవి రాకుంటే భవిష్యత్తు కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని ఓపెన్‌గానే వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రేంసాగర్ రావు హెచ్చరికల నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవి ఎవరిని వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## ఆశలు ఆవిరి

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కాచెల్లెళ్ల దుర్మరణం
- నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ వద్ద ప్రమాదం
- ఈఏపీ ఎంట్రన్స్ పరీక్ష రాసి తిరిగి వస్తుండగా కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొని ప్రమాదం
- మృతులు నిర్మల్ జిల్లా పెంబి మండలం లోతొర్య తండాకు చెందిన అశ్విని, మంజుల
- దుబాయ్‌లో తండ్రి..
- తండాలో విషాదఛాయలు




# నీట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు




- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు..
- మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5వరకు
- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ

నీట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. 4వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలసి పరిశీలించారు.




## సమాజ నిర్మాణంలో
# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని సంపాదించి మెరుగైన సమాజ నిర్మాణానికి పాటు పాడాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని బిఎడ్ కళాశాలలో జరిగిన ఛాత్రోపాధ్యాయుల వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నవసమాజ నిర్మాణానికి ఛాత్రోపాధ్యాయులు బీజం వేయాలని అన్నారు. చదువే ప్రతి ఒక్కరి ఆయుధం కావాలని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఒక్కరూ చదువునే ఆయుధంగా మలచి సమాజంలో పేరుకుపోయిన అజ్ఞానాన్ని రూపుమాపడానికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం, ఛాత్రోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# వడగండ్లతో అపార నష్టం

### రెండు వందల ఇండ్లపై కప్పులు నేల మట్టం



**నెన్నెల, మే 2 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని పలు గ్రామాలలో గురువారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులు, వడగండ్ల వర్షానికి గ్రామాలు అతలం కుతలమయ్యాయి. నెన్నెల, ఘనపూర్, గొల్లపల్లి, చిత్తపూర్, అవుడం, గంగారాం, కొత్తూరు, వెంకటాపూర్ గ్రామాలలో దాదాపు రెండు వందల రేకులు ఇండ్లు, గుడిసెలు, పై కప్పులు లేచి పోయాయి. పలు చెట్లు విరిగి ఇండ్లపై పడ్డాయి. పదిమంది వరకు గాయాలపాలయ్యారు. పలు పశువులకు, చెట్లపై ఉన్న పక్షులకు గాయాలయ్యాయి. వరి పొలాలు నేల రాలిపోయాయి. చెట్లు ఎక్కడికక్కడ విరిగి రోడ్లపై పడడంతో రోడ్ల వెంట నాటిన చెట్లు గాలికి విరిగి పోయాయి. రాత్రి వేల రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. కరెంటు స్తంభాలు విరి గిపడ్డాయి. శుక్రవారం ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో దేవేందర్, నష్టపోయిన పంటలను, దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు.





# బాలికల భవిష్యత్‌కు బలమైన బాట బాలశక్తి

### ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**






బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ సంస్థలోరాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజినల్ డైరెక్టర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణ ఆహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న 'బాలశక్తి' కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్, ఫైనాన్షియల్ లిటరసీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎక్స్పోజర్ విజిట్స్‌పై విస్తృతంగా వివరించారు. బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం, వెల్నెస్, ఆర్థిక అవగాహన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, బాలికలకు పోషకాహారం, కళ్లద్దాలు, అవసరమైన వైద్యసాయం అందించినట్లు పేర్కొన్నారు. బాలికల్లో ఆర్థిక, సాంఘిక అవగాహన, క్రమశిక్షణ పెంచేందుకు జిల్లాలోని ప్రముఖ బ్యాంకులకు, ప్రభుత్వ రంగ సంస్థలకు, చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులు సందర్శించినట్లు తెలిపారు.నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశా లల విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ కా ర్యాలయాలను సందర్శించడంతో వారికి విశేష అనుభ వం లభించిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ డైరెక్టర్ రమేష్, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ, జిల్లాల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం



**మంచిర్యాల, మే 2 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ మంచిర్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు అమిరి శెట్టి రాజు కుమార్, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొడ్డున మల్లేష్, మంచిర్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేష్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్త కులగణన పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేబినెట్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. దీని వల్ల రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాల వారికి సామాజిక న్యాయం కోణంలో కలుగుతాయన్నారు. రాబోయే రోజుల్లో మోదీ ప్రభుత్వం మరిన్ని చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పల్లి రాకేష్, మంచిర్యాల అసెంబ్లీ కన్వీనర్ తోట మల్లిఖార్జున్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిలు బోయిని హరికృష్ణ, రెడ్డి మల్ల అశోక్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు దేవరకొండ వెంకన్న, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి నాగుల రాజన్న, బెల్లంకొండ మురళీ, పూదరి రాంచందర్, బీ జే వై ఎం పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మేరెడీ కొండ శ్రీనివాస్, తరుణ్ సింగ్, రవీందర్ యాదవ్, పవన్ కుమార్, అనిల్ కుమార్ బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా పరిశీలకులుగా వచ్చిన పీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ అడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ బోజ గౌడును శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు నర్సా గౌడ్ కృష్ణ మోహన్ గౌడ్ లింగాగౌడ్ రాజేశ్వర్ గౌడ్ రవీందర్ గౌడ్ తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.



# 5 నుంచి మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

### ■ కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**






భూ భారతి చట్టం అమలులో భాగంగా మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌లతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ (ఎంసీఆర్ ఎచ్ఆర్డీ) నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 12, 759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్రవ్యాప్తంగా రాబోయే సదస్సుల్లో సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, ప్రతి దరఖాస్తును మే నెలాఖరు లోపు పూర్తిగా పరిశీలించి, జూన్ 2 నాటికి పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రజలకు సాయం చేసేందుకు గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూముల్లో పొజిషన్ ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లేకపోయినా, తగిన దశల వారీగా పరిశీలన చేయాలన్నారు. మే 5న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు విస్తృత చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగు నీరు, పారిశుధ్యం, మెడికల్ క్యాంపులు, విద్యుత్ సరఫరా కల్పించాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ప్రశ్నా పత్రాల రక్షణ కోసం సీసీ కెమెరాలు, పోలీసు భద్రత కల్పించాలని, మధ్యాహ్నం 1.30 తర్వాత గేట్లు మూసి, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోనికి అనుమతించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మంజూరైన 51 వేల ఇండ్లలో 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే మొదలయ్యాయని, మే 10 నాటికి ఇంటి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్హుల జాబితా ప్రకటించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సమయానికి అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ కింద ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేయాలని, భూ సర్వే, ఆర్ఎస్ఆర్ ఎక్సెస్ సమస్యలను పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. అసైన్డ్ భూముల విక్రయాలపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం కింద దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని, అధికారుల సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. నీట్ పరీక్షపై గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల సమాచారం పత్రికల ద్వారా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్ పాల్గొన్నారు.







### ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులను

# సమర్థవంతంగా నిర్వహించాలి

■ వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మంచిర్యాల, మే 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాకు ఒక మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఎల్ఎ కమిషనర్ నవీన్ మిట్టల్, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్, వైద్య,ఆరోగ్య శాఖ కమిషనర్ క్రిస్టియాన జెడ్ చెంగ్‌తులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, నీట్ పరీక్షలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ఆర్ చట్టంపై మొదటి విడతగా రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలోని 28 జిల్లాలలో జిల్లాకు ఒక మండలంలో ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు సక్రమంగా జరిగేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమిలేని అర్హులైన నిరుపేదలు ఉన్నట్లయితే పట్టాలు ఇచ్చేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంతో పాటు భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ పరిధిలో గల పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పోర్టల్లో లబ్ధిదారుల ధృవీకరణ ఆధార్ నెంబర్లతో పూర్తి చేయాలని తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే కేంద్ర ప్రభుత్వ నిధులు రావని లబ్దిదారులకు వివరించి నిర్ణీత ప్రదేశంలో ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా పైలట్ మండలంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన జాబితాలో అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధికారి శ్రీనివాస్ రావు, గృహ నిర్మాణ ప్రాజెక్టు అధికారి బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 2 (ప్రభాత సమాచారం)**

జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో 75ం కేటగిరీలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా క్రీడాకారుడు పి. రాజలింగు అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్‌కు ఎంపికైన రాజలింగుకు బ్యాడ్మింటన్ సంఘం తరుపున 20వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్లో కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ కందికట్ల మధుకుమార్, ప్రతినిధులు నల్ల వెంకటేశ్వర్ల, నలివెల శంకర్, వెన్నపురెడ్డి నరేష్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, మే 2 (ప్రభాత సమాచారం)**

పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చే నగదు ఎంతో కొంత ఆసరాగా ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బోథ్ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన రూ. 2,42,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరడిగొండ లో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలమడుగు మండలంలోని ఉండం గ్రామానికి చెందిన చోటే ఖాన్‌కు మంజూరైన రూ.45,000, నేరడిగొండ మండలంలోని తర్నం గ్రామానికి చెందిన కామెరి రాజేశ్వర్ కి రూ. 27,000, ఇచ్చోడ మండలంలోని ఆడిగావ్ (బి)కు చెందిన సావుబాయికి రూ.60,000, సోనాల మండల కేంద్రానికి చెందిన బొరిగేపు సుశీల కి రూ. 16,500, బోథ్ మండలంలోని దన్నూర్ (బి) గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి



కి రూ. 25,500, రవి కి రూ. 41,500, నల్ల రాజేశ్వర్ రెడ్డి కి రూ. 16,500, ముసుకు రాజేశ్వర్ రెడ్డి కి రూ. 10,000 చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, అభిరాం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## అభ్యుదయవాది బసవేశ్వర మహారాజ్

**ముథోల్, మే 2 (ప్రభాత సమాచారం)**

భైంసాలో వీరశైవ లింగాయత్ ముథోల్ శాఖ ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వీర శైవ లింగాయత్ సంఘ భవనంలో బసవేశ్వర చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భజన సంకీర్తన కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం పట్టణంలో సంఘ భవనం నుండి గాంధీ గంజ్ వరకు నిర్వహించిన శోభా యాత్రలో పెద్ద ఎత్తున వీర శైవలింగ సోదరులు పాల్గొని నృత్యాలు చేస్తూ భజన పాటలు పాడుతూ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ధర్మాబాద్ బాలాపూర్ అంగీరియాకు చెందిన మహారాజులు లక్ష్మణ్ దత్తు పటేల్ తదితరులు



ప్రవాచనాలను బోధించారు. మహాత్మా బసవేశ్వరుడు గొప్ప అభ్యుదయవాది అని కొనియాడారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కామన్న అప్పటేల్, మారుతి పటేల్ నాగభూషణం పాండురంగ నారాయణ పటేల్, గంగాధర్ పాల్గొన్నారు.

### వడ దెబ్బకు గురికాకుండా

## అప్రమత్తంగా ఉండాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 2 (ప్రభాత సమాచారం)**



వేసవి తీవ్రత దృష్ట్యా వడ దెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో వైద్య-ఆరోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసిన, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్ళవలసి వస్తే తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి, తెల్లటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకులోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం, సాయంత్రం వేళలలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయాలలో పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, త్రాగునీటి వసతి, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలలో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

## రైతుల నుండి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, మే 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 332 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 154 కొనుగోలు కేంద్రాల ద్వారా 3 వేల 818 మంది రైతుల వద్ద నుండి 33 వేల 740 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 13 కోట్ల 43 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 155 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 3 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 26 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాల్లో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలన్నారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్, గోనె సంచులు, టార్పాలిన్లు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.








## రెవెన్యూ సదస్సులను
# పకడ్బందీగా నిర్వహించాలి

- 5 నుంచి ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు
- 20వ తేదీలోపు సదస్సులు పూర్తయ్యేలా ప్రణాళిక
- ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు
- కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

సమగ్ర అధ్యయనం జరిపిన మీదట రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూభారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో పైలట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్ల నేతృత్వంలో ప్రతి మండలానికి రెండు బృందాలను నియమించాలని, ప్రతీ బృందంలో తహసీల్దార్, సర్వేయర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ బృందాలు నిర్దేశిత గ్రామంలోనే ఉంటూ భూ సమస్యలపై ప్రజలు, రైతుల నుండి అర్జీలు స్వీకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ వరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేని వారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. కబ్జాలకు, అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూములను సైతం గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకుని పక్కాగా వాటి వివరాలను రికార్డులలో పొందుపర్చాలని ఆదేశించారు. భూభారతి నూతన చట్టంపై రాష్ట్రంలో 605 మండలాలకు గాను ఇప్పటివరకు 590 మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని, 85,527 మంది పౌరులు, 1,62,577 మంది రైతులు అవగాహన సదస్సులలో పాల్గొన్నారని మంత్రి వివరించారు. ఇదిలాఉండగా, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఒక్కో నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు గాను లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, ప్రతి దరఖాస్తును మే నెలాఖరు లోపు పూర్తిగా పరిశీలించి, జూన్ 2 నాటికి పరిష్కరిం చాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రజలకు సాయం చేసేందుకు గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూముల్లో పొజిషన్ ఉన్న నీరు పేదలకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చిం చి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసిన వెంటనే ఏరోజుకు ఆ రోజు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు జాబితాను పంపి వారి ఆమోదం తీసుకోవాలని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేశారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లబ్ధిదారుల చెక్ లిస్ట్ ను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ అధీనంలో జాగ్రత్తగా భద్రపర్చాలని అన్నారు. లబ్ధిదారులు ఇంటిని 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, మంజూరీ తెలుపబడిన ప్రతి లబ్ధిదారుడు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరపాలన్నారు. అదే సమయంలో నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో ఇంటి నిర్మాణ పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఈ మేరకు ఏ.ఈ స్థాయి అధికారులను ప్రతి మండలానికి ఒకరు చొప్పున కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి తక్షణమే లబ్ధిదారుల ఖాతాలలోకి ఇందిరమ్మ ఇళ్ల పథకం డబ్బులను జమ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బు గుప్తా, ట్రైనీ కలెక్టర్ సలోని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

**తాండూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు, ప్రజారక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ స్వామి అన్నారు. గోలేటి గ్రామంలో శుక్రవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో పోలీసులు సోదాలు నిర్వహించి సరైన పత్రాలు లేని పలువాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబాను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసుల సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత సత్ప్రవర్తన కలిగి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల రక్షణ కోసమే పోలీసులు అన్నివేళలా పాటుపడతారని పేర్కొన్నారు. నేర రహిత సమాజం, ప్రజా శ్రేయస్సు కోసం ప్రజలు, యువత పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్సీ

**బెజ్జూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని తెనుగువాడలో గత కొన్ని నెలలుగా తాగునీటి సమస్య నెలకొంది. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ దండే విఠల్ దృష్టికి విఠల్ యువసేన సభ్యులు తీసుకొని వెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ ఆదేశంతో యువసేన సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారాంతో కలిసి చేతిపంపును శుక్రవారం మరమ్మతులు చేయించారు. దీంతో తెనుగువాడ వాసులు ఎమ్మెల్సీ దండే విఠల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామ సభలు ప్రజల అభిప్రాయాలకు అద్దం పట్టే వేదికలు






**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**

భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం, కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ), తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ భాగస్వామ్యంతో నిర్మల్‌లో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జెడ్పీ సీఈవో గోవిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలు ప్రజల అభిప్రాయాలకు అద్దం పట్టే వేదికలని, ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ద్వారా పాలనలో పారదర్శకత, బాధ్యతా భావం పెరుగుతుందని తెలిపారు. శిక్షణ ద్వారా పంచాయతీ కార్యదర్శులు తమ విధులను మరింత మెరుగుపరుచుకునే అవగాహన పొందుతారని ఆయన వివరించారు.

జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామసభల ప్రాధాన్యం, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018 ప్రకారం ప్రజల భాగ స్వామ్యంతో కూడిన పాలన, సమాచార హక్కు చట్ట అమలు, మహిళా సాధికారత, బాలల సంరక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మొదటి రోజు గురువారం కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హ క్కు చట్టం–2005, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు, మహిళా గ్రామసభలు, స్వయం సహాయక బృందాలతో సమన్వయం వంటి అంశాలపై నిపుణులు అధికారులకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ఆదిలాబాద్ శిక్షణ కేంద్ర మేనేజర్ ఏ. రాజేశ్వర్, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఈఈ సందీప్, రిసోర్స్ పర్సన్స్ సాయిప్రసాద్, తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# పానీపూరీ బండి సీజ్.. రూ.5 వేలు ఫైన్

- ఆరుగురి అస్వస్థత ఘటనపై
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందన

**బెల్లంపల్లి, మే 2 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో కలకలం రేపిన పానిపూరి తిని అస్వస్థకు గురైన ఘటనపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించారు. నాణ్యత లేని పానిపూ రీ విక్రయించి ఆరుగురి అస్వస్థత ఘటనపై మున్సిపల్ అధికారులు స్పందించారు. పట్టణంలోని కాల్టెక్స్‌లో పానీపూరి తిని ఆరుగురు అస్వస్థకు గురైన సంఘటన తెలిసిందే. ఈ మేరకు ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించి చర్యలకు ఆదేశించారు. ఆ మేరకు పానీ పూరి బండి యజమానికి రూ. 5000 జరిమానా విధిస్తూ నోటీసు జారీ చేశారు. అంతేకాకుండా పానీపూరి బండిని సైతం సీజ్ చేశారు. ఈ సంఘటనతో చిరు వ్యాపారులు పానీ పూరి తయారీలో సుచి శుభ్రతపై శ్రద్ధ పెట్టడానికి దోహదపడుతుందని పలువురు భావిస్తున్నారు. దీంతో పట్టణంలోని పానీ పూరీ చిరు వ్యాపారులు షాక్ గురయ్యారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ సునీల్,సిబ్బంది పాని పూరీ బండి ని సీజ్ చేశారు. పానీ పూరీ బండి యాజమాని సారాన్ కు రూ.5 వేల జరిమాన విధించారు. ఈ సంఘటనతో అప్రమత్తమైన మున్సిపల్ అధికారులు పట్టణంలో పానిపూరీ విక్రయాలను నిర్వహించరాదని గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఆదేశాలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## నాడు పోలీస్ స్టేషన్..
# నేడు పోలీస్ లైబ్రరీ

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తిర్యాణి పాత పోలీస్ స్టేషన్ ను సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ గ్రంథాలయంగా మార్చారు. పోలీసు గ్రంథాలయాన్ని చిత్తరంజన్ ఆధ్వర్యంలో నేడు ప్రారంభించనున్నారు. కార్యక్రమాన్ని పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు, విద్యార్థులు, లైబ్రరీ ప్రేమికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**రామకృష్ణాపూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూంల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నోళ్ల పేర్లను లబ్దిదారుల జాబితాలోకి చేర్చి లేనోళ్లకు మొండిచెయ్యి చూపిస్తున్నారని మాజీ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తంచేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జాబితాలో కాంగ్రెస్ నాయకులు అవకతవకలు చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం జిల్లా పాలన అధికారి కుమార్ దీపక్ కి ఫిర్యాదు చేశారు. అధికారులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు అర్హులైన నిరుపేదల పేర్లను తొలిగించి ఆన్ లైన్‌లో పేర్లను నమోదు చేసుకొని వారి పేర్లను చేర్చడం, ఆర్థికంగా ముందు ఉన్నవారి పేర్లను లబ్దిదారుల జాబితాలోకి చేర్చడం జరిగిందని తెలిపారు. లబ్దిదారుల జాబితాల్లో జరిగిన అవకతవకలపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని,అలాగే రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూములను కేటాయించాలని నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రామిడి కుమార్, రెవెల్లి ఓదేలు, అరుణ్, మని, శివ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల జాబితా అందజేత



**బెల్లంపల్లి, మే 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేసిన సర్వే ప్రకారం ఇండ్ల జాబితాను శుక్రవారం ఆర్డీవో హరికృష్ణకు అందజేశారు. 34 వార్డులకు గాను 25 వార్డుల జాబితాను తయారు చేసినట్లు పేర్కొన్నారు. పూర్తి పారదర్శకంగా ఇండ్ల అభ్యర్థుల జాబితాను తయారు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

### బ్యాగులో రూ.3 లక్షల విలువ చేసే నగలు

**తాండూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

తాండూరు మండల కేంద్రం నుంచి మంచిర్యాలకు శుక్రవారం వెళ్తున్న ఓ మహిళ ప్రయాణికురాలు మంచిర్యాల హైటెక్ సిటీ దగ్గర ఆటో దిగి బ్యాగు మర్చిపోయి దిగింది. గమనించిన ఆటో డ్రైవర్ బ్యాగులో మూడు లక్షల విలువైన బంగారం ఉండడంతో ఆటో యూనియన్ నాయకులకు సమాచారం అందించాడు. ప్రయాణికురాలి ఆచూకీ తెలుసుకొని ఆటోలో మర్చిపోయిన 3లక్షల బంగారం బ్యాగును ఆమెకు అప్పగించారు.



# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మందమర్రి, మే 2 (ప్రభాత సమాచారం)**

దేశవ్యాప్తంగా జనగణన తోపాటు కులగణనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానికి నరేంద్ర మోడీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ మాట్లా డుతూ దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత 1952లో కులగణన చేపట్టగా సుమారుగ 78 సంవత్సరాల్లో ఇప్పటివరకు కుల గణన జరగక పోవడం దౌర్భాగ్యకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలు భారత దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభు త్వం ఏ రోజున కులగణన చేపట్టకపోవడం సిగ్గుచేటని విమ ర్శించారు. 1952లో అప్పటి ప్రభుత్వం కులగణన చేపట్టిన తర్వాత దళిత, గిరిజన, అల్పసంఖ్యాకుల గణన చేపట్టి దళితు లను షెడ్యూల్డ్ క్యాస్ట్‌గా గిరిజనులను షెడ్యూల్ తెగలుగా ప్రక టించి రాజ్యాంగంలో వారికి అనేక హక్కులను కల్పించినటు వంటి విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలలో అత్యంత అల్పసంఖ్యాక వర్గాలు ప్రభుత్వ ఫలాలకు నోచుకోకుండా జీవిస్తున్నారని కులగణన ద్వారానే వారికి న్యా యం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ స్వాతంత్రం అనంతరం తీసుకున్న అనేక సాసోపేతమైన నిర్ణయాలన్ని కూడా బీజేపీ మాత్రమే చేయగలిగిందని సాహసోపేతమైన నిర్ణయాలన్నీ బీజేపీ తోనే సాధ్యమన్నారు. తెలంగాణలో చేపట్టిన కుల గణన కార్యక్రమాన్ని చూసి నరేంద్ర మోడీ దేశంలో కులగణనకు పిలుపునిచ్చారని కాంగ్రెస్ ప్రచారం చేయడం హాస్యస్పదమని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డివి దీక్షితులు, రాంటెంకి దుర్గరాజు, వీహెచ్‌పీ నాయకులు సత్యనారాయణ, పట్టణ నాయకులు కోలేటి శివ, సంతోష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ



**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

ఆలయాల నిర్మాణాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేసి ప్రభుత్వ నిధులతో ఆలయాలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని మాజీ మంత్రి రామన్న పేర్కొన్నారు. జైనథ్ మండలం, కరంజి గ్రామంలో నూతన ఆలయంలో నంద మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు నిర్మించనన్ని వివిధ ఆలయాల నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ దేవతల ప్రాధాన్యత ఎంతో విలువైందన్నారు. అంటు వ్యాధులు దరిచేరకుండా గ్రామ దేవతలు కాపాడతాయని దృఢమైన నమ్మకంతో పూజించడం జరుగుతుందన్నారు. నాయకులు మారిశెట్టి గోవర్ధన్, మహేందర్ రెడ్డి, బిక్కి రవీందర్, గంగన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన టిఎంఆర్ఎస్ విద్యార్థులు

**ముథోల్, మే 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముధోల్‌లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించారు. ముస్కాన్ 560, షేక్ సమ్రీన్ 549, సానియా 549 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ డి. జ్యోతి తెలిపారు. గత ఐదు సంవత్సరాలు నుండి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థినిలను ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 100% ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థుల ప్రతిభ ముఖ్యపాత్ర పోషించిందన్నారు. రాబోయే రోజుల్లో సైతం విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయ బృందంతో సమష్టిగా తమ వంతుగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.









## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాది

**సారంగాపూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది అన్నారు. శుక్రవారం మండలంలోని బీరవెల్లి, ప్యారామూర్, తాండ్ర, వైకుంఠపూర్, వంజర్, మలక్ చించోలి, ధని, గోపాలపెట్, చించోలి(బి) గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి క్వింటాలుకు మెదటి రకానికిరూ. 2320/- రెండవరకంనికి రూ.2300/- మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి, డైరెక్టర్లు శుభాష్ రెడ్డి, పోతారెడ్డి, ప్రశాంత్ మండల్ స్పెషల్ ఆఫీసర్ భాలిగ్ అహ్మద్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, మధుకర్, భూమారెడ్డి, ముత్యం రెడ్డి మురళి, సాయన్న, ప్రేమానంద్, భోజన్న, సూర్యం సత్యం, మషీర్, ముక్త్యార్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాలు

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లాలోని మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల్లో ఈ నెల ఒకటి నుంచి ఏడు వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలను విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సుదర్శన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో విద్యుత్ భద్రత వారోత్సవాల ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కల్పించేందుకు వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ ఉద్యోగులు 24 గంటలు అత్యవసర సేవలు అందిస్తున్నారని లూస్ లైన్స్ తెగిపోయిన వైర్లు వంగిపోయిన విద్యుత్ స్తంభాలు నోవోల్టే సమస్య మీటర్ రీడింగ్ తప్పులు ఆన్లైన్ బిల్లింగ్ పేమెంట్ వ్యవసాయ కనెక్షన్లు తదితర అంశాలపై అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్ డి.నాగరాజు విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైసుమిల్లర్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**మందమర్రి, మే 2 (ప్రభాత సమాచారం)**

రైసుమిల్లర్లు కేటాయించిన లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీగణపతి, అంబికాసాయి, వాసవీ, వెంకటేశ్వర రైసుమిల్లులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొని రైసుమిల్లులకు తరలిస్తుందన్నారు. రైసుమిల్లులకు వచ్చిన లారీలను వెంట వెంటనే అన్‌లోడ్ చేసి పంపించాలన్నారు. అవసరం అయితే హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మంచినీరు, నీడ , ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం సన్నవడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. రిజిష్టర్‌లను, రికార్డులను పరిశీలించారు. ఉద్యోగులు సమయ పాలన పాటించాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలుంటాయన్నారు.





- గొర్రెల స్కాల్‌లో ఏసీబీ దూకుడు
- ప్రధాన నిందితుడు మొయినుద్దీన్ అరెస్ట్
- దళారి మొయినుద్దీన్ నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ లోకేశ్వరం మండల వాసి
- నిందితుడి నుంచి కీలక సమాచారం, ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు..
- మారుమూల గ్రామం నుంచి కోట్లకు పడగలెత్తిన మొయినుద్దీన్ సామ్రాజ్యం..
- మాజీ మంత్రి పీఏతో సంబంధాలు..
- నిర్మల్‌కు రానున్న ఏసీబీ అధికారులు
- సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ
- గొర్రెల పంపిణీలో చేతి వాటం ప్రదర్శించిన కొంత మంది అధికారులు
- గొర్రెల స్కాంపై ఇటీవల 'ప్రభాత సమాచారం'లో కథనాలు..



# గొర్రెల స్కామ్‌పై కదులుతున్న డొంక



గొర్రెలను మింగిన అనకొండలు..
స్కీమ్ కాదు స్కామ్
ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గొర్రెల స్కామ్‌పై 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
గొర్రెల స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ-1 నిందితుడు మొయినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ గొర్రెల పంపిణీ పథకంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని తేలడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విచారణను ఏసీబీ అధికారులకు అప్పగించింది. ఈ కేసులో ఇప్పటి వరకు 17 మందిని అరెస్ట్ చేయగా శుక్రవారం మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. మొయినుద్దీన్ నిర్మల్ జిల్లా భైంసా డివిజన్‌లోని లోకేశ్వరం మండలానికి చెందినవాడు కావడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. కాగా ఈ కేసు నమోదైన వెంటనే మొయినుద్దీన్ తన కుమారుడు ఇక్రాముద్దీన్ కలిసి దుబాయ్ పారిపోయాడు. కేసు నమోదు అయినప్పటి నుంచీ మొయినుద్దీన్, ఆయన కుమారుడు ఇక్రాముద్దీన్ పరారీలోనే ఉన్నారు. ఇద్దరి పాస్‌పోర్టులను అధికారులు ఇప్పటికే ఇన్పౌండ్ చేశారు. వీరిద్దరూ 'లోలోన దిలైవ్' అనే సంస్థ పేరుతో దళారి వ్యవహారాన్ని నడుపుతూ ప్రభుత్వ పథకాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. చాలా రోజుల తర్వాత శుక్రవారం దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. అతడిని వెంటనే విమానాశ్రయం నుంచి నేరుగా బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. గొర్రెల పంపిణీ స్కాంలో మొయినుద్దీన్ కీలకపాత్రధారి అని అధికారుల విచారణలో వెల్లడైన నేపథ్యంలో ఏసీబీ ఏం నిగ్గు తేలుస్తుందోననే ఆసక్తి నెలకొన్నది. కాగా మోయినుద్దీన్ ఈ కుంభకోణంలో గొర్రెల కొనుగోలు కంట్రాక్టరుగా వ్యవహరించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే అతనికి సంబంధించిన నివాసాల్లో సోదాలు నిర్వహించి కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తుంది. అలాగే ఇదే కేసులో ఇప్పటికే అరెస్టు చేసిన వారి నుంచి కీలక సమాచారం సేకరించారు. ఈ స్కాంలో రాంచందర్, కళ్యాణ్‌ల పాత్ర స్పష్ట మైందని తేల్చారు. వీరిద్దరు కలిసి బ్రోకర్లు, ప్రైవేటు వ్యక్తుల సహకారంతో వివిధ ప్రాంతాల్లో గొర్రెలను కొనాలని రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులకు, ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. దీంతో వారిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా.. 14 రోజుల రిమాండ్‌ను ఏసీబీ కోర్టు విధించింది. కాగా మొత్తం రూ.1200 కోట్ల మేర అవినీతికి ఈ స్కాం దారి తీసిందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో మాజీ మంత్రి ఓఎస్టీ కళ్యాణ్, మాజీ ఎండీ రామచందర్, వెటర్నరీ అధికారులు సహా 17 మందిని అధికారులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో మొయినుద్దీన్ నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ లోకేశ్వరం మండలంలోని ఓ మారుమూల గ్రామానికి చెందినవాడు కావడంతో ఏసీబీ అధికారులు ఇక్కడ సైతం సోదాలు నిర్వహించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మొయినుద్దీన్ అరెస్టుతో గొర్రెల పంపిణీలో కొంత మంది అధికారులు సైతం చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలున్నాయి.. మొయినుద్దీన్‌కు ఉమ్మడి జిల్లా లోనూ పలువురు అధికారులతో సంబంధాలుండడంతో వారి పేర్లను బయట పెడితే నిజాలు నిగ్గుతేలే అవకాశాలున్నాయి.. దీంతో అక్రమాలకు పాల్పడిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

- కేబినెట్ విస్తరణకు రెడీ
- రెండుమూడు రోజుల్లో ప్రకటన
- వెంటనే ప్రమాణస్వీకారం
- ఢిల్లీలో సీఎం రేవంత్ బిజిబిజీ
- సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు
- విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చలు
- జాబితాలో వివేక్, ప్రేంసాగర్ రావు పేర్లు..



# మంత్రి యోగమెవరికో?

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
కేబినెట్ విస్తరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఇటీవల ఉగాదికి విస్తరణ జరుగుతుందని ప్రచారం జరిగినా చివరి నిమిషంలో వాయిదా పడింది. తాజాగా శుక్రవారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) భేటీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లడంతో మంత్రివర్గ విస్తరణపై మళ్లీ చర్చ మొదలైంది. ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ కేబినెట్‌ను విస్తరించడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. పార్టీలో అన్నివర్గాల వారికి కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని హైకమాండ్ భావిస్తోంది. దీంతో సామాజిక న్యాయం చేశామన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాలన్నది వారి వ్యూహంగా తెలుస్తోంది. ఇప్పటికే బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో పాస్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇదే జోష్‌లో కేబినెట్‌లోనూ సామాజిక న్యాయం చేసిందనిపించుకోవాలనేది పార్టీ పెద్దల ప్లాన్ చెబుతున్నారు. కేబినెట్ బెర్త్ కోసం ఎప్పటినుంచో వేచి చూస్తున్న నేతలకు ఈసారైనా మంత్రి పదవులు దక్కుతాయా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఢిల్లీ వెళ్లారు. సీడబ్ల్యూసీ భేటీకి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ ఈ భేటీకి తప్పని సరిగా హాజరు కావాలని పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. తాజా రాజకీయ పరిణామాలపై సీడ బ్ల్యూసీ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో నిర్వహించిన బీసీ కులగణనకు సంబంధించిన వివరాలను సీడబ్ల్యూసీ సభ్యులకు వివరించే అవకాశం ఉందని తెలుస్తోంది. పనిలోపనిగా పార్టీ పెద్దలతో కొత్త మంత్రుల జాబితాపై సీఎం ఆమోదముద్ర వేయించుకుంటారన్న ప్రచారం జరుగుతోంది. రేవంత్ కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరుకు ఆరు బెర్త్‌ను ఈసారి నింపనున్నట్లు తెలుస్తోంది. మొత్తం ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. కేబినెట్‌లో ఇప్పటి వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చోటు దక్కలేదు.. దీంతో ఉమ్మడి జిల్లాలోని వివిధ సామాజికవర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు వినిపిస్తోంది. వివేక్‌కు దాదాపు మంత్రి పదవి ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల మంచిర్యాల జిల్లాలో జరిగిన ఓ సభలో మాట్లాడిన ప్రేంసాగర్ రావు తనకు మంత్రి పదవి రాకుంటే భవిష్యత్తు కార్యాచరణ తీవ్రం గా ఉంటుందని పార్టీకి ఓపెన్‌గానే వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రేంసాగర్‌రావు హెచ్చరికల నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవి ఎవరిని వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు అక్కాచెల్లెళ్ల దుర్మరణం

నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)
*తండ్రి వలస కూలీ.. మూడేళ్ల క్రితం దుబాయ్ వెళ్లాడు.. అక్కడ ఓ కపెంనీలో పని చేస్తున్నాడు.. తల్లి పిల్లల్ని బాగా చదివించి ప్రయోజకులను చేయాలని ఏడారి దేశానికి వెళ్లి పని చేస్తున్నాడు.. అక్కడ పరిస్థితి బాగా లేకపోవడంతో గత కొంత కాలంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు.. తల్లి స్థానికంగా వ్యవసాయ పనులు చేస్తూ చేదోడువాదోడుగా ఉంటున్నారు. వీరి కష్టాన్ని గుర్తించిన పిల్లలు చిన్నప్పటి నుంచే చదువులో ఉన్నతంగా రాణించేవారు. పెద్దకూతురు అశ్విని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల పూర్తి చేసింది.. రెండవ కూతురు మంజుల ఇచ్చోడలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది. మంచి మార్కులు తెచ్చుకున్న ఇద్దరు ఉన్నత స్థాయిలో చూడాలనుకున్నారు ఆ కనోళ్లు. అలాంటిది ఆ ఇద్దరిని విధి రోడ్డు ప్రమాదం రూపంలో కబలించడంతో వారి ఆశలు అడియాసలయ్యాయి.*

దీనికి సంబంధించిన వివరాలిలాఉన్నాయి. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్ శివారులోని 44వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు అక్కడికక్కడే మృతి చెందారు. నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని లోతర్య తండాకు చెందిన బానవత్ మంజుల (19), బానవత్ అశ్విని(17) శుక్రవారం ఈఏపీ ఎంట్రెన్స్ రాసేందుకు కారులో హైదరాబాద్ వెళ్లారు. పరీక్ష రాసి తిరిగి వస్తుండగా.. అర్గుల్ శివారులోని జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. కారులో ప్రయాణిస్తున్న అక్కా చెల్లెళ్లు మంజుల, బానవత్ అశ్విని అక్కడికక్కడే మృతి చెందారు. కారును నడుపుతున్న జాదవ్ హంసరాజుకు కాలు, చేయి విరిగాయి. అతడిని ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

# నీట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్






**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**
నీట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలో 7 కేంద్రాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి ఏడు పరీక్ష కేంద్రాలను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడు కేంద్రాలలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు, సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు, ప్రభుత్వ బాలికల పాఠశాల భుక్తాపూర్, ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆర్ట్స్, కామర్స్, బంగారి గూడ తెలంగాణ మోడల్ స్కూల్, 6, 7 తెలంగాణ రెసిడెన్షియల్ మైనార్టీ స్కూల్‌లో 2 కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు అవసరమైన పెన్నులను పరీక్షా కేంద్రంలోని అందించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. పరీక్ష పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

---

### ఇందిరమ్మ ఇళ్ల పనులు నిలిపివేసిన
# అటవీ శాఖ అధికారులు

**బెజ్జూర్, మే 2 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని సుశ్మీర్ గ్రామంలో ఇందిర మ్మ ఇళ్లను అటవీ అధికారులు నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బెల్లూరు మండలంలో పైలట్ ప్రాజెక్టుగా సుశ్మీర్ గ్రామాన్ని ఎంపిక చేసి, 22 ఇండ్లు ఇందిరమ్మ మంజూరు చేసింది. సుష్మీర్ గ్రామంలో గిరిజనులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలున్నప్పటికీ, బెజ్జూర్ అటవీ అధికారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించవద్దని, నిర్మిస్తున్న ఇళ్లను నిలిపివేశారు. దీంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని మంజూరు చేస్తే, తాము ఇళ్ల నిర్మాణాల కోసం కందకాలు తవ్వకొని లక్షల రూపా యలు ఖర్చు పెట్టుకున్నామని, దీంతో నష్టపోతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అధికారులు ఇందిరమ్మ ఇండ్లను అడ్డుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం బెజూర్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ రేంజ్ అధికారికి సుష్మీర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. తమ సమస్యను పరిష్కరించి, న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయమై బెజ్జూర్ ఇన్చార్జి రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్ సంప్రదించగా, సుష్మీర్ గ్రామం రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్నందునఇండ్ల పనులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిలిపివేసినట్టు తెలిపారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**ఇంద్రవెల్లి, మే 2 (ప్రభాత సమాచారం)**
ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులు పాస్ అయ్యే దిశగా ప్రత్యేక కృషి చేయాలని ఇంటర్ బోర్డ్ రాష్ట్ర పరిశీలకుడు వెంకటేశ్వర్ అన్నారు. శుక్ర వారం మండలంలోని లింప్ గూడలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను చేశారు. ఈ మేరకు అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. మే నెల పూర్తిగా అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఇంటర్ బోర్డ్ నిబంధనలపై నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రిన్సిపల్ మారుతి, అధ్యాపకులు తదితరులున్నారు.

---

# మోదీ చిత్ర పటానికి ఎంపీ, ఎమ్మెల్యేల పాలాభిషేకం

**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**
దేశ భవిష్యత్తు దృష్ట ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల జన గణన, కులగణన చేయాలని నిర్ణయించారని ఎంపీ గోడం నగేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణన, కుల గణన చేపట్టేందుకు ప్రకటించడంతో ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవా రం మోదీ చిత్ర పటానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. కేంద్రం కులగణనకు ఒప్పుకోవడం తమ విజయమని కాంగ్రెస్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఈ కులగణన అనే ది ఉపయోగపడే విధంగా ప్రతి



వర్గానికి, అన్ని పథకాలు అందే విధంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, నాయకులు వేదవ్యాస్, జోగు రవి, భూమేష్, రాకేష్, సుభాష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం



- కార్యకర్తలు కష్టపడి పని చేయాలి
- మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేద్దామని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్ మర్యాద పూర్వకంగా ఇంద్రకరణ్ రెడ్డి నివాసంలో కలిసి రాజకీయ పరిణామాలపై చర్చించారు. ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టి ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్య కలిగించి ప్రయోజనం పొందేలా ప్రతి కార్యకర్త కష్టప డి పని చేయాలని అటువంటి వారికి భవిష్య త్తులో రాజకీయ పదవులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు సర్సా గౌడ్ రమణా రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

---



# హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కాగజ్‌నగర్ క్రాస్ రోడ్ వద్ద 5న జరగనున్న జాతీయ రహదారి 363 ప్రారంభోత్సవం, బహిరంగ సభా స్థలిని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఆదిలాబాద్ ఎంపీ నగేష్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, పార్కింగ్ సౌకర్యం, భోజనం తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల మండలాధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.

# నీట్ పరీక్షకు పటిష్ట బందోబస్తు

### కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**



నీట్ పరీక్ష సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 4న జిల్లా కేం ద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళా శాలలో జరగనున్న నీట్ పరీక్ష సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసే విధంగా పోలీస్ శాఖ పటిష్ట భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు అడ్మిట్ కార్డులో పొందుపరిచిన నియమ, నిబంధనలు పాటించి అధికా రులకు సహకరించాలని కోరారు. విద్యార్థులకు ఏమై నా సమస్య ఎదురైతే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# నిర్మల్ జిల్లాలో పోలీసు యాక్ట్

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో శాంతిభద్ర తల దృష్ట్యా జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. పోలీసు యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, పోలీస్ ఉన్నత అధి కారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాద న్నారు. నిషేధిత ఆయుధాలు, ప్రేలుడు పదార్థాలు వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగిం చేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను, ప్రజలు గుమిగూడటం నిషేధమన్నారు.

---

# ఆదిలాబాద్ జిల్లాలో షీ టీం బృందాల పనితీరు భేష్

**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**
మహిళల భద్రతకు షీ టీం బృందాలు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీ టీం బృందాలు యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాల్లో మహిళలకు ప్రత్యేకంగా 21 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరుస్తున్నామని వెల్లడించారు. ఏప్రిల్ నెలలో షీ టీం బృందాల ద్వారా నాలుగు ఎఫ్ఐఆర్ కేసులు, పది పెట్టీ కేసులు నమోదు చేశామని వివరించారు. షీ టీం బృందాలు నెల రోజులలో 110 గ్రామాలు సందర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని అన్నారు. వివిధ ప్రదేశాలలో ఉండి మహిళలను వేధిస్తున్న వారిని ఆదిలాబాద్‌కు రప్పించి కేసులను నమోదు చేయడంలో ఆదిలాబాద్ షీ టీం బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయని ప్రశంసించారు. ఆపత్కాల సమయంలో షీ టీం బృందాలను సంప్రదించాలంటే 87126 59953 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 42 హాట్‌స్పాట్‌లను గుర్తించి వాటిని ప్రతి వారం ఆకస్మికంగా తనిఖీ చేస్తూ పర్యవేక్షిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌లపై, సోషల్ మీడియాలలో జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరుస్తున్నామని వివరించారు.

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





# తాటి ముంజలు అస్సలు వదలొద్దు

## ఎలాంటి కల్తీలేని ప్రకృతి ఇచ్చే ఆహారం

ముథోల్, మే 2 (ప్రభాత సమాచారం)

సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే.

**కడుపు త్వరగా చల్లబడుతుంది**

తాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపో యేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం.

**మలినాలను బయటకు నెట్టేస్తుంది**

తాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

**తాటి ముంజలతో శరీరానికి శక్తి**

తాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.



**తాటి ముంజలతో బరువుకు చెక్**

కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.

# ప్రజాస్వామ్య గొంతుక పత్రిక స్వేచ్ఛ




ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటిది పాత్రికేయుల సేవ. దేశానికి అన్నదాతలు వెన్నెముక అయితే వార్తా సమాచారాన్ని ప్రజలకు అందించే పాత్రికేయులు ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు ప్రజాస్వామ్యానికి మూడు మూల స్తంభాలు కాగా నాలుగో స్తంభంగా ప్రసార మాధ్యమాలు నిర్వర్తించే పాత్ర అత్యంత ప్రధానమైనది. ప్రభుత్వానికి ప్రజలకు నడుమ వారధిగా నిలుస్తూ పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేయడంలో పత్రికలు, ప్రసార మాధ్యమాలు కీలక భూమిక పోషిస్తాయి. మారుతున్న ప్రపంచంలో నిరంతరం జరిగే సంఘటనలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తేవడంలో పాత్రికేయుల కృషి అమూల్యమైనది.

**ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం**

ప్రతి ఏటా మే 3వ తేదీన జరుపుకునే ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం, పత్రికా స్వేచ్ఛ ఆవశ్యకతను ప్రపంచానికి గుర్తు చేస్తుంది. 1991లో ఆఫ్రికన్ పాత్రికేయులు నమీబియాలోని విండ్ హాక్‌లో చేసిన తీర్మానాలకు గుర్తుగా 1993లో ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశం మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం, దాని పరిరక్షణకు చర్యలు చేపట్టడం, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు నివాళులర్పించడం దాని ముఖ్య ఉద్దేశ్యాలు. ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట అంశంపై దృష్టి సారిస్తూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది అంటే 2025 ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ ఇతివృత్తం 'పాత్రికేయం, ప్రసార మాధ్యమాలు, మానవ హక్కులపై కృత్రిమ మేధ చూపే ప్రభావం'. ఇది నేటి డిజిటల్ ప్రపంచంలో పాత్రికేయం ఎదుర్కొంటున్న కొత్త సవాళ్లు, అవకాశాలను ప్రతిబింబిస్తున్నది. కృత్రిమ మేధ ఒక వైపు వార్తల సేకరణ, విశ్లేషణ, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వార్తల పంపిణీలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నప్పటికీ, మరో వైపు అనేక కొత్త ప్రమాదాలను కూడా సృష్టిస్తోందన్న వాస్తవాన్ని ఈ ఇతివృత్తం నొక్కి చెబుతున్నది.




**యుద్ధ క్షేత్రంలో యోధులు – అసామాన్య ధైర్యానికి అభివందనం !**

యుద్ధాలు, అంతర్యుద్ధాలు, ఘర్షణలు జరిగే ప్రాంతాలలో పని చేయడం పాత్రికేయులకు నిత్యం ప్రాణాలతో చెలగాటం లాంటిది. బాంబు దాడులు, కాల్పులు, అపహరణలు, నిర్బంధాలు వంటి ప్రమాదాలు వారిని వెన్నాడుతూనే ఉంటాయి. సిరియా, యెమెన్, ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, ఇటీవల ఇజ్రాయెల్‌హమాస్ ఘర్షణ జరిగిన పాలస్తీనా వంటి చోట్ల వందలాది పాత్రికేయులు ప్రాణాలు కోల్పోయారు లేదా తీవ్రంగా గాయపడ్డారు. ఈ భయానక పరిస్థితులలోనూ, మహిళా పాత్రికేయులు అసాధారణ ధైర్యంతో పని చేస్తున్నారు. పురుష సహోద్యోగులతో పాటు సమానంగా ప్రమాదాలను ఎదుర్కొంటూనే, వారు లైంగిక వేధింపుల భయం, భద్రతాపరమైన ఆందోళనలు, సాంస్కృతిక కట్టుబాట్లు, కుటుంబ బాధ్యతలు వంటి అదనపు సవాళ్లను కూడా అధిగమించాల్సి వస్తున్నది. వారి తెగువ, నిబద్ధత, బాధితుల గళాన్ని వినిపించాలనే తపన స్వేచ్ఛా పాత్రికేయానికి నిలువెత్తు నిదర్శనం.

**కృత్రిమ మేధ: అవకాశాలు – ఆపదలు**

ఈ ఏడాది ఇతివృత్తానికి అనుగుణంగా కృత్రిమ మేధ పాత్రను పరిశీలిస్తే, ఇది వేగవంతమైన సమాచార విశ్లేషణకు, సుదూర సంవేదన ద్వారా యుద్ధ ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు, తప్పుడు సమాచారాన్ని గుర్తించడానికి ఉపయోగపడే వీలుంది. అయితే, ఇదే సాంకేతికత కృత్రిమ నకిలీ దృశ్యాల (డీప్‌ఫేక్స్) తయారీకి, అసత్య వార్తల సృష్టికి, ప్రచార యుద్ధాలకు ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. ఇది క్షేత్రస్థాయిలో పనిచేసే పాత్రికేయుల విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. ముఖ గుర్తింపు వంటి నిఘా సాంకేతికతలు విలేకర్ల భద్రతకు పెను ముప్పుగా పరిణమించవచ్చు. కృత్రిమ మేధ అల్గారిథమ్‌ల పక్షపాతం, పారదర్శకత లోపం, మానవీయ కోణం కొరవడటం వంటివి కూడా ప్రతికూల ప్రభావాలే. మానవ హక్కుల పరిరక్షణకు కృత్రిమ మేధ ఉపయోగపడే అవకాశం ఉన్నట్లే, గోప్యతా హక్కు ఉల్లంఘన, వివక్షకు దారితీసే ప్రమాదాలూ ఉన్నాయి. కనుక, మానవ విలువలు, ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తూ, నైతిక, చట్టపరమైన చట్రాల నడుమ కృత్రిమ మేధను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**క్షీణిస్తున్న స్వేచ్ఛ– భారతదేశ పరిస్థితి:**

'రిపోర్టర్స్ విత్‌అవుట్ బోర్డర్స్' అనే అంతర్జాతీయ సంస్థ ఏటా విడుదల చేసే ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక, ఆయా దేశాలలో పాత్రికేయుల స్వేచ్ఛా స్థాయిని వెల్లడిస్తుంది. 2024 సంవత్సరం సూచికలో 180 దేశాలలో భారత దేశం 159వ స్థానంలో నిలిచింది. 2023 నాటి 161వ స్థానంతో పోలిస్తే స్వల్ప మెరుగుదల కనిపించినా, పొరుగు దేశాలైన పాకిస్తాన్ (152), శ్రీలంక (150) కంటే వెనుకబడి ఉండటం ఆందోళనకరం. రాజకీయ, చట్టపరమైన, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక పరిస్థితుల పరంగా స్కోరు తగ్గడం గమనార్హం. పాత్రికేయులపై దాడులు, నిర్బంధాలు, చట్టపరమైన వేధింపులు పెరగడం పత్రికా స్వేచ్ఛకు అవరోధంగా మారుతున్నాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతం విలేకర్లకు రెండవ అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంగా నిలవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తుంది.

**వారసత్వం – బాధ్యత**

భారతదేశంలో స్వతంత్ర పాత్రికేయానికి పునాది వేసిన 'భారతీయ పాత్రికేయ పితామహుడు' జేమ్స్ అగస్టస్ హికీ స్ఫూర్తిని మనం గుర్తుంచుకోవాలి. 1780లో 'బెంగాల్ గెజెట్' పత్రికతో ఆయన ప్రారంభించిన నిర్భయ, నిష్పాక్షిక వార్తా సంస్కృతి నేటికీ ఆదర్శం. భారత రాజ్యాంగపు 19(1)(ఏ) అధికరణం వాక్ స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛల ద్వారా పత్రికా స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. అయితే, అధికరణ 19(2) కింద కొన్ని పరిమితులూ ఉన్నాయి. ఈ స్వేచ్ఛను కాపాడుకుంటూ, సంక్షోభ సమయాలలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించడం విలేకర్ల కర్తవ్యం. ఖచ్చితమైన సమాచారం అందించడం, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం, బాధితుల పక్షాన నిలవడం అత్యవసరం.

**స్వేచ్ఛకు రక్షణ – భద్రతకు భరోసా**

ప్రాణాలకు తెగించి, ప్రతికూల పరిస్థితుల్లోనూ నిజాలను నిగ్గు తేల్చేందుకు పోరాడుతున్న ప్రతి పాత్రికేయుడికి, ముఖ్యంగా యుద్ధ క్షేత్రాలలోని ధీర వనితలకు వందనాలు. విధి నిర్వహణలో అమరులైన పాత్రికేయుల త్యాగాలను స్మరించుకుందాం. ఈ ఏడాది ఇతివృత్తం నొక్కిచెప్పినట్లు, కృత్రిమ మేధ వంటి సాంకేతిక సవాళ్లను నైతికంగా అధిగమిస్తూ, విలేకర్ల భద్రతకు భరోసా కల్పించడం, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడం మనందరి సామాజిక బాధ్యత. విశ్వసనీయమైన, నైతిక విలువలతో కూడిన పాత్రికేయం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయగలమని, సమాజానికి సరైన సమాచారం అందించగలమని గుర్తించుకుందాం.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించే దిశగా ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎమ్మెల్యే కోవలక్ష్మిలతో కలిసి ఆసిఫాబాద్ మండలం గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్టమొదటి బ్యాచ్ విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణులైన సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. మొట్టమొదటి బ్యాచ్ 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయం-మని, ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. అనం-తరం పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరిం-చారు. ప్రభుత్వ పాఠశాలలను చదివి ఉత్తమ మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచా-రని, భవిష్యత్తులో మంచి స్థానాన్ని సాధించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# స్టీమ్ ల్యాబ్ ప్రారంభం

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో శుక్రవారం అకాడమిక్ మానిటరి అధికారి ఉద్దేవ్ స్టీమ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీడబ్ల్యూపి ఇంటెరిక్స్ వారి ఆర్థిక సహకారంతో విభా, సివెడిఎ సంస్థల ఆధ్వర్యంలో ల్యాబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జంగు, సంస్థ సభ్యులు నరేష్, బాలకృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉట్నూర్ మండల బిజెపి అధ్యక్షుడిగా

# బింగి వెంకటేష్ నియామకం

**ఉట్నూర్, మే 2 (ప్రభాత సమాచారం)**



భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షుడిగా ఉట్నూర్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బింగి వెంకటేష్‌ను బీజేపీ పార్టీ అధిష్టానం నియమించింది. ఆయన నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

### దేశంలో కులగణన

# కాంగ్రెస్ విజయమే

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కులగలను చేపట్టి కులాల దామాషా పద్ధతిలో రిజర్వేషన్లను పెంచాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పోరాటం వల్లనే కేంద్రం దిగివచ్చి కులగరణకు ఆమోదం చెప్పడం జరిగిందని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# నేటి పట్టణ బంద్ మద్దతు

**మంచిర్యాల, మే 2 (ప్రభాత సమాచారం)**

ఉగ్రదాడిలో అమరులైన దేశ పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలనే ఉద్దేశ్యంతో నేడు మంచిర్యాలపట్టణ బంద్ పిలుపునకు పూర్తి సహకారం అంది స్తామని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పట్టణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యాపార, వాణిజ్య, సముదాయాలు విద్యాసంస్థలు, ఆటో యూనియన్ బంద్‌కు సహకరించాలని కోరారు.

### అడవి పంది దాడిలో

# రైతుకు తీవ్ర గాయాలు

**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**



అడవి పంది దాడిలో రైతు తీవ్రంగా గాయపడిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. బేల మండలంలోని బాది గ్రామానికి చెందిన నిమ్మల రామ్ రెడ్డి శుక్ర వారం తన వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా ఒకేసారి అడవి పంది దాడి చేసింది. ఈ దాడిలో ఆయన తొడ భాగం, కాళ్లకు తీవ్ర గాయా లయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

# రోడ్లపై పశువులను వదిలే యజమానులపై కేసులు నమోదు

**ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్..**

**ఇచ్చోడ, మే 2 (ప్రభాత సమాచారం)**



ఇచ్చోడ మండలంలోని కోకస్‌మన్నూర్ వద్ద జరిగిన బస్సు లారీ ఆటో ప్రమాదంలో నిర్లక్ష్యంగా రోడ్డుపై పశువులను వది లిన యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యజ మానుల పట్ల తీవ్రంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడతా యని హెచ్చరించారు. ఈ జంతువులు వాహన ప్రమాదాలకు కారణమవుతాయి, ఆస్తికి నష్టం కలిగిస్తాయి మరియు ట్రాఫి క్‌కు అడ్డుకుంటాయి, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగి స్తాయి అని తెలిపారు. కోకస్ మనూర్ వద్ద జరిగిన ప్రమా దంలో పశువుల యజమాని రావు సబ్ షిండే ముక్రా కె గ్రామానికి చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. ఈ ప్రమాదంలో 13 మందికి గాయా లైనయని ఒక మహిళ చనిపోవడం జరిగిందని తెలిపారు. పశువుల యజమానులు తమ జంతువులను సరిగ్గా భద్రప రచాలని, రోడ్ల దగ్గర నిర్లక్ష్యంగా వదిలివేయవద్దని తెలిపారు. పాటించకపోతే జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# బెల్లంపల్లి ఏరియా గనుల్లో 78 శాతం బొగ్గు ఉత్పత్తి




**బెల్లంపల్లి, మే 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఏరియాలోని గనులు ఏప్రిల్ మాసంలో 78శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి జీఎం మచ్చ గిరి నరేందర్ తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఏప్రిల్ మాసానికి సంబంధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. బెల్లంపల్లి ఏరియాలోని గనులు ఏప్రిల్ మాసంలో 3.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 78 శాతంతో 2.74 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని వివరించారు. కైరగూడ ఓసీపీ వద్ద జరుగుతున్న పనుల కారణంగా ఉత్పత్తి కొంతమేరకు తగ్గిందని, దానిని అధిగమించడానికి అందరి సహకారంతో కృషి చేస్తామని అన్నారు. గోలేటి ఓసీపీ ప్రారంభోత్సవం కోసం కసరత్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియాకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అందరి సహకారంతో అధిగమిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్ఓ టూ జీఎం రాజమల్లు ,డీజీఎం ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, సీనియర్ పీవో ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# హక్కుల సాధనకు మున్నూరు కాపులు ఐక్యం కావాలి



**బెల్లంపల్లి, మే 2 (ప్రభాత సమాచారం)**

మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన సాధ్యమవుతుందని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్ అన్నారు. శుక్రవారం కాసిపేట మండలం దేవాపూర్ లోని సల్పాలవాగు సమీపంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన జరిగిన మున్నూరు కాపు నూతన కమిటీ సన్మాన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్ తో కలిసి హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతి ఏదాది బుక్స్ అందించడం, పేదింటి యువతి పెళ్లికి మంగళ సూత్రాలు అందించడం జరుగుతుందన్నారు. పేదలకు సంఘం తరుపున సహాయ సహకారాలు అందించడం ఎల్లవేళ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కాసిపేట మండల మున్నూరు సంఘం నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్, మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం తిరుపతి పటేల్, జిల్లా యూత్ అధ్యక్షుడు తేండ్ర శ్యామ్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి ఇంగు నారాయణ పటేల్, గౌరవాధ్యక్షులు అగ్గు శ్రీనివాస్ పటేల్, సిద్ధం బాపు పటేల్, ఉపాధ్యక్షులు మచ్చ అశోక్ పటేల్, మడిపల్లి తిరుపతి పటేల్, సిద్ధం రాములు పటేల్, కోశాధికారి పొనగంటి రాజేందర్ పటేల్, సంయుక్త కార్యదర్శి సూరం కిషన్ పటేల్, పొనగంటి తిరుపతి పటేల్, గుర్రాల వేణు పటేల్, పొనగంటి అశోక్ పటేల్, పులుగం మల్లేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# నీట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

నీట్ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణ కొంకు జిల్లా కేంద్రంలో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 287 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, ఇందు లో 209 మంది మహిళ అభ్యర్థులు, 78 మంది పురుష అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. నీట్ పరీక్ష ఈ నెల 4వ తేదీన మధ్యా హ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష కేం ద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు అవ సరమైన పెన్నులను పరీక్షా కేంద్రంలోని అందించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

### సెల్‌టవర్ల నిర్మాణాల్లో

# వేగం పెంచాలి

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

భారత్ సంచార్ నిగం లిమిటెడ్ నెట్‌వర్క్ టవర్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డివిజన్ ఫారెస్ట్ అధికారి సుశాంత్ బొగాడేతో కలిసి తహసీల్దా ర్లు, రేంజ్ అధికారులు, బీఎస్ఎన్ఎల్ అధికారులతో టవర్ల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మారుమూల ప్రాంతాలకు మొబైల్ నెట్‌వర్క్ సేవలు అందించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల నిర్మాణం, నూతన టవర్ల నిర్మాణం కొరకు స్థలాల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన చోట అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి స్థలాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు.



## నానికి బిగ్ షాక్..

ఈ మధ్య కాలం టాలీవుడ్ సినిమాలను పైరసీ భూతం పట్టిపీడిస్తోంది. సినిమా విడుదలైన 24 గంటల్లోనే ఫుల్ హెడీ ప్రింట్ ఆన్లైన్ లో ప్రత్యక్షమవుతోంది. దీనిపై నిర్మాతలు, హీరోలు కఠినంగా హెచ్చరిస్తున్నప్పటికీ లీకులు మాత్రం ఆగడంలేదు. తాజాగా మరో సినిమా పైరసీ భూతానికి బలైంది. మే1న విడుదలైన నాని 'హిట్3' విడుదలై 24 గంటలు గడవకముందే ఫుల్ హెడీ ప్రింట్ లీకైంది. 4xBet, ibomma, మూవీ రూల్స్ వంటి పైరసీ వెబ్ సైట్లలో ఒరిజినల్ ఆడియోతో దర్శనమిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో నాని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.




## 'స్పిరిట్' మొదలయ్యేది అప్పుడే..!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ది రాజాసాబ్, ఫౌజీ చిత్రాల షూటింగ్లో బిజీగా ఉన్నాడు. అలాగే డార్లింగ్ లైన్-అప్ కూడా మామూలుగా లేదు సలార్ 2, కల్కి 2, స్పిరిట్, అలాగే దర్శకుడు ప్రశాంత్ వర్మతో చేయబోయే ఓ కొత్త ప్రాజెక్ట్ లైన్ లో ఉన్నాయి. అయితే వీటిలో స్పిరిట్ పై మాత్రం ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఎందుకంటే "యానిమల్" వంటి బ్లాక్బస్టర్ హిట్ ఇచ్చిన సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కించడం. ఇటీవల నిర్మాత భూషణ్ కుమార్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో స్పిరిట్పై కొన్ని కీలక అప్డేట్స్ వైరల్ గ మారాయి. స్పిరిట్ మూవీ షూటింగ్ ఇంకో 2-3 నెలల్లో ప్రారంభమవుతుంది అని క్లారిటీ ఇచ్చాడు ప్రొడ్యూసర్. అంతేకాకుండా, 'యానిమల్ పార్క్' షూటింగ్ కూడా 'స్పిరిట్' సినిమా విడుదలైన తరువాతే మొదలవుతుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే స్పిరిట్ స్క్రిప్ట్ను పూర్తిచేశారని, ప్రస్తుతం నటీనటుల ఎంపికపై దృష్టి పెట్టారని తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్ను సందీప్ రెడ్డి వంగా, ప్రణయ్ రెడ్డి వంగా కలిసి నిర్మిస్తున్నారు. నిర్మాణ బాధ్యతలు టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా చేపట్టనున్నాయి. మ్యూజిక్ ఆర్జీవీ సినిమాల్లో తన టాలెంట్ను నిరూపించుకున్న హర్ష వర్ధన్ రమేశ్వర్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించనున్నారు




## ఫ్లాప్ హీరోయినే కావాలంటున్న శర్వానంద్..!

టాలీవుడ్ లో తనదైన స్టైల్తో గుర్తింపు పొందిన డింపుల్ హయాతి , గత రెండు సంవత్సరాలుగా వెండితెరపై కనిపించలేదు. రామబాణం చిత్రంతో ఘోర పరాజయాన్ని చవిచూసిన తర్వాత ఆమె నుంచి కొత్త సినిమా అనౌన్స్మెంట్ రాలేదు. సోషల్ మీడియాలో మాత్రం హాట్ ఫోటోషూట్లతో ఫ్యాన్స్తో టచ్లో ఉంటుంది. కాని కెరీర్ పరంగా మాత్రం సైలెంట్గానే ఉంది. ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఏడు సంవత్సరాలు కావొచ్చినా, ఇప్పటికీ డింపుల్కు ఒక మంచి హిట్ దక్కలేదు. పేరులో మార్పు చేస్తూ 'హయాతి' అని యాడ్ చేసినా అదృష్టం మాత్రం మారలేదు. గల్ఫ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, తక్కువ కాలంలోనే తమిళం, హిందీ భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. అయినప్పటికీ, అభినేత్రి 2, అత్రంగి రే వంటి చిత్రాలు ఆమె కెరీర్కు పెద్దగా కలిసిరాలేదు. వాల్మీకిలో స్పెషల్ సాంగ్ చేసినా, కిలాడీలో రవితేజ సరసన నటించినా, డింపుల్కు బ్రేక్ మాత్రం రాలేదు. ఇక గోపిచంద్ తో తీసిన రామబాణం పూర్తిగా ఫెయిల్ అవ్వడంతో సినిమాల నుంచి విరామం తీసుకున్నట్లైంది. టాలీవుడ్కి చెందిన డింపుల్ తమిళ చిత్రాల్లోనూ అదృష్టాన్ని పరీక్షించుకుంది కానీ ఫలితం అదే. 'మాస్ మహారాజా', 'మ్యాచో స్టార్' వంటి హీరోల సరసన కనిపించినా ఆమె కెరీర్ హిట్ టర్న్ తీసుకోలేదు. అయితే తాజాగా డింపుల్కు ఒక కొత్త అవకాశం లభించింది. ప్రస్తుతం శర్వానంద్ హీరోగా నటిస్తున్న 38వ సినిమా 'భోగి'లో హీరోయిన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే విడుదలైన 'భోగి'(Bhogi) ఫస్ట్ స్పార్క్ గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. శర్వానంద్ సైతం ఇటీవల వరుస ఫెయిల్యూర్స్తో సతమతమవుతున్నాడు. మనమే, మహా సముద్రం, ఆడాళ్ళు మీకు జోహార్లు వంటి సినిమాలు ఆశించిన విజయం సాధించలేకపోయాయి.



బుట్ట బొమ్మ పూజా హెగ్డే టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా కొనసాగింది ఐతే రాధే శ్యాం తర్వాత సడెన్ గా ఆమెకు ఛాన్సులు రాకుండా పోయాయి. తెలుగులో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ కి సినిమాలు చేస్తే వర్క్ అవుట్ అవుతుంది కానీ ఒక్కటంటే ఒక్క ఆఫర్ కూడా ఆమెకు రాలేదు. గుంటూరు కారం సినిమా నుంచి ఆమె ఎగ్జిట్ అవ్వడం కూడా పూజా హెగ్డే తెలుగు ఆఫర్లు రాకపోవడానికి కారణమని అంటారు. ఐతే తెలుగులో పరిస్థితి ఇలా ఉంటే కోలీవుడ్ లో అరకొర అవకాశాలతో నెట్టుకొస్తుంది పూజా హెగ్డే. ఓ పక్క బాలీవుడ్ లో కూడా సినిమాలైతే చేస్తుంది కానీ అక్కడ సక్సెస్ రేటు చాలా తక్కువ ఉంది. సల్మాన్ తో చేసిన సినిమా ఫ్లాప్ అవగా రీసెంట్ గా వచ్చిన షాహిద్ కపూర్ దేవ్ కూడా నిరాశ మిగిల్చింది. నెక్స్ అమ్మడు వరుణ్ ధావన్ తో సినిమాకు రెడీ అవుతుందని తెలిసింది. ఐతే లేటెస్ట్ గా అమ్మడు కోలీవుడ్ హీరో సూర్యతో ఒక సినిమా చేసిన విషయం తెలిసిందే. తమిళ్ లో క్రేజీగా తెరకెక్కిన ఈ సినిమా తెలుగులో కూడా రిలీజైంది. ఐతే ఆ సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న పూజా హెగ్డే తీరా రిజల్ట్ చూశాక డిజప్పాయింట్ అయ్యింది. సూర్య వింటేజ్ లుక్స్, మాస్ యాక్షన్ ఇవన్నీ ఉన్నా కేవలం కొద్దిమందికి అది కూడా కార్తీక్ సుబ్బరాజ్ స్టైల్ సినిమాలను ఇష్టపడే వారికే ఈ మూవీ నచ్చుతుంది. అందులోనూ పూజా హెగ్డే డీ గ్లామర్ లుక్ ఆమెకు అసలు సూటవ్వలేదు. పూజా బేబీ సినిమాలో ఉంది అంటే గ్లామర్ షో నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది. అదే ఎక్స్పెక్టేషన్స్ తో సినిమాకు వెళ్లిన వారు నిరాశ చెందుతున్నారు. పూజా హెగ్డే కూడా ఇక మీదట ఇలాంటి సినిమాలే చేయాలని అనుకుంటున్నా అంటూ చెప్పగా అమ్మడు ఈ సినిమా రిజల్ట్ తో షాక్ అయ్యే ఉంటుంది. కొంతమంది హీరోయిన్స్ డీ గ్లామర్ లుక్, నో మేకప్ లుక్ తో తమ అభినయంతో మెప్పిస్తారు. కానీ పూజా హెగ్డేకి గ్లామర్ పరంగానే క్రేజ్ ఉంది. సో తప్పకుండా అమ్మడు ఈ టైప్ రోల్స్ చేస్తే ఆమె కెరీర్ కి హెల్ప్ అవ్వడం సంగతి అటుంచితే ఉన్న ఇమేజ్ కూడా పోయి అసలు ఏ ఛాన్స్ లు రాకుండా ఉంటాయి. పూజా హెగ్డే మాత్రం ఈసారి తన నటనతో ఆడియన్స్ ని మెప్పిస్తా అని అనుకోగా రియాక్షన్ మాత్రం ఆమెను షాక్ అయ్యేలా చేస్తుందని చెప్పొచ్చు.

## బుట్ట బొమ్మ పరిస్థితి ఏంటి..?



## డిప్యూటీ డైరెక్టర్‌కు సన్మానం

**నిర్మల్, మే 2 (ప్రభాత సమాచారం)**

ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ నిర్మల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి జాదవ్ అంబాజీ నాయక్ ను శుక్రవారం గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో నిర్మల్ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో 98 శాతం ఫలితాలు రావడంతో డిడిని కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తుకారాం సీనియర్ ఉపాధ్యాయులు పల్స గజ్జరం తదితరులు ఉన్నారు.

## చట్టం దృష్టిలో ప్రతీ ఒక్కరూ సమానమే

**వీడీసీలు అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు..**

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

గ్రామాభివృద్ధి కమిటీలు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని ఇష్టారీతిన అక్రమ వసూళ్లు, గ్రామ బహిష్కరణ వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. న్యాయస్థానాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించకుండా గ్రామ అభివృద్ధి పేరుతో వసూళ్లు చేయడం చట్ట వ్యతిరేకమని, గ్రామ అభివృద్ధి కమిటీలు గత 15 సంవత్సరాల క్రితం కొన్ని గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో గ్రామ అభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకున్నారని, కాలక్రమేనా ఈ గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు భూ తగాదాలు వివాహ సంబంధ తగాదాలు అన్నదమ్ముల తగాదాలు భార్యాభర్తల తగాదాలతో వారిని పిలిపించి పంచాయితీలలో వారు వినకుంటే వారికి దండుగా వేసి చట్టం చేయవలసిన పనిని వారి చేతుల్లోకి తీసుకొని వాళ్లను పోలీస్ స్టేషన్లకు, న్యాయస్థానానికి ఆశ్రయించకుండా గ్రామ ప్రజలను తాము చెప్పిన విధంగా వినాలని, లేకుంటే ఆ గ్రామం నుండి వెలివేస్తాము అని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో డబ్బులు వసూలు చేయడానికి గ్రామ అభివృద్ధి పేరుతో బెల్ట్ షాపులను, ఇసుక అక్రమ రవాణాపై, కళ్ళు దుకాణాలను వేలం వేయడం ఎక్కువ ధర చెల్లించిన వ్యక్తికి ఆ గ్రామంలో వస్తువులను అమ్మే విధంగా వసూళ్లను చేయడం చట్ట విరుద్ధం అని తెలిపారు. గ్రామాభివృద్ధి పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామాలలో బెల్ట్ షాపులను కళ్ళు దుకాణాలను నిర్వహించుకోవడానికి అనధికారికంగా అనుమతులు జారీ చేయడానికి వీడీసీలకు ఎటువంటి అనుమతి లేదన్నారు. బేల పోలీస్ స్టేషన్ నందు, జైనథ్, బోథ్, ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు వీడీసీలపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గతంలో సాంగ్వి గ్రామాలలోని విడీసీలపై ఇసుక ట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై కేసులో నమోదు చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితం జైనథ్ బోరాజ్ మండలాలలోని పెండలవాడ సాంగ్వి గ్రామాలలోని వీడిసి సభ్యులు భూమారెడ్డి అతని సోదరుడు రాంరెడ్డి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ - వైద్య శిబిరాన్ని ప్రారంభించి పరీక్షలు చేయించుకున్న ఎస్పీ**



**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**

పోలీసు సిబ్బంది 24 గంటలు విధులను నిర్వర్తిస్తూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తారని ఆరోగ్యం పట్ల ఎటువంటి అశ్రద్ధ వహించకుండా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల ముందస్తుగా ఆలోచించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉచితంగా మేడ లైఫ్ మంచిర్యాల మరియు రిమ్స్, శ్రీవిష్ణు న్యూరో ఆదిలాబాద్ వారి సహకారంతో కార్డియాలజీ, గైనకాలజీ, పల్మనాలజీ, జనరల్ ఫిజీషియన్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ ఇలాంటి విభాగాలలో సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందు జిల్లా ఎస్పీ, వైద్య బృందం కలిసి రిబ్బన్ కట్ చేసి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరంను పరిశీలించి వైద్య సిబ్బందితో అన్ని రకాల పరీక్షలను సిబ్బందికి నిర్వహించాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని ముందస్తుగా ఆలోచించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, నవీన్ కుమార్, కార్తీక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలకు క్రమం తప్పకుండా నీరందించాలి



**జైపూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

నర్సరీల్లోని మొక్కలకు క్రమం తప్ప కుండా నీరందించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇందారం, టేకుమట్ల, కిష్టాపూర్, వేలాల గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్లాస్టిక్, వ్యర్థాలను రోడ్లపై ఉంచకుండా శుభ్రం చేయాలన్నారు. డ్రైనేజీల్లో పూర్తిస్థాయిలో మట్టి తీయా లన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు. నీటిలో బ్లీచింగ్ పౌడర్ కలపాలని, ఇబ్బం దులు లేకుండా నీటి సరఫరా చేయాలన్నారు. ఎండల తీవ్రత నుంచి నర్సరీల్లోని మొక్కలను రక్షించు కోవడానికి నెట్‌షెడ్‌లను సరి చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని బస్టాండ్, కూడళ్ల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసి రంజాన్‌లలో ఎప్పుడు నీరు ఉండేలా చూడాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, పంచాయతీ కార్యదర్శులు సుమన్, శ్రావణి, ప్రశాంత్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## జొన్న లాపతిని 16 పశువులు మృతి







**ఇచ్చోడ, మే 2 (ప్రభాత సమాచారం)**

బజార్‌హత్నూర్ మండలంలోని బుర్కపల్లి గ్రామంలో జొన్న ల్యాపతిని పదహారు పశువులు మృతి చెందాయి. ఈ విషయమై బజార్ హత్నూర్ ఇంచార్జి పశు వైద్యాధికారి పర్వీజ్ అహ్మద్ మాట్లాడుతూ పశువుల మంద బుర్కపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో హైడ్రోజన్ సైనైడ్ జొన్న ల్యాప తినడం వల్ల పదహారు పశువులు మృతి చెందాయని, నలభై పశువులకు సిబ్బందితో కలిసి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే పశు వైద్య సిబ్బంది అక్కడికి చేరుకొని పశువులకు వైద్యం అందిస్తున్నారు.



## ప్రమాదవశాత్తు ఆటో దగ్ధం

**ముథోల్, మే 2 (ప్రభాత సమాచారం)**

బాసర ట్రిపుల్ ఐటీ వద్ద నుంచి బైంసాకు వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఆటోలో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ అప్ర మత్తతతో వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. ఎండ తీవ్రత వల్ల ఇంజన్ వెడెక్కి ప్రమాదం సంభవించి ఉండొచ్చని భావిస్తున్నారు.

## ఇద్దరిపై కేసు నమోదు

**బెల్లంపల్లి, మే 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో దాడి చేసుకున్న సంఘటనలో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. బస్తీలో గుడుంబా అమ్ముతున్నారని సమాచారం మేరకు ఎక్సైజ్ కానిస్టేబుల్ సురేష్ వెళ్ళగా లావుడియా దీపక్, లావుడియా మోహన్లు గొడవపడ్డారు. ఇరువురు ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా ఇరువురికి గాయాలయ్యాయి. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

**రాజీవ్ యువవికాసం**

## ఇంటర్వ్యూలు ప్రారంభం

**బెజ్జూర్, మే 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తులను శుక్రవారం బెజ్జూర్ ఎంపీడీవో బండారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ కార్పొరేషన్లు ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. బెజ్జూరు మండలంలోని పాపన్నపేట, సోమిని, సుస్మీర్, కృష్ణ పెల్లి, ముగవెల్లి గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజ యువ వికాసం కు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎంపీడీవో బండారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# వేసవి క్రీడాశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఉట్నూర్, మే 2 (ప్రభాత సమాచారం)**
గిరిజన విద్యార్థులు వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సూచించారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలో కేబీ కాంప్లెక్స్‌లోని క్రీడా మైదానంలో వేసవి క్రీడాశిక్షణ శిబిరాలను ప్రారంభించిన అనంతరం ఆమె ప్రసంగించారు. వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడలతోనే ప్రతిభావం తులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చారని గుర్తు చేశారు. అర్చరీ శిక్షణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంకా ఎటువంటి సౌకర్యాలు, అవసరం ఉన్న కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. ఇటీవల స్కోచ్ అవార్డు అందుకున్న ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తాను అధికారులు, క్రీడాకారులు, పీడీలు, క్రీడా పాఠశాల సిబ్బంది సన్మానించారు. అనంతరం అధికారులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ అంబాజీ, ఏసీ ఏంఓ జగన్, ఏపీఓ పీవీటీజీ మనోహర్, గిరిజన క్రీడాధికారి పార్థసారధి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచండ భానుడి.. చండ్ర నిప్పులు..!

■ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో డేంజర్ బెల్స్ ■ మండుతున్న ఎండలు
■ నిర్మల్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ

**ఆదిలాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే భయపడు తున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ ప్రజలు కీలక సూచనలు చేసింది. రానున్న మూడు రోజుల పాటు ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. గురు, శుక్రవారాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తెలుస్తోంది. గాలిలో తగ్గుతున్న తేమ, వేడి గాలుల వలన ఉక్కపోతతో పాటు, రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. నేటి నుంచి (శనివారం) మూడు రోజుల పాటు టెంపరేచర్లు కూడా భారీగా పెరిగే



అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. పగటిపూట ఎండలు, సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలకు ఎక్కువగా ఛాన్స్ ఉందని అంచనా వేస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలో 43 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. నిర్మల్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు రానున్న మూడు రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వానలు కురుస్తాయని.. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షం పడే ఛాన్స్ ఉందని అంచనావేసింది. ఈ ఏడాది సమ్మర్ సీజన్‌లో వాతావరణం మునుపటి కంటే భిన్నంగా ఉంది. ఎండలు, వానలు ఒకేసారి సంభవిస్తున్నాయి. దీంతో డిఫరెంట్ వెదర్ ఉంది. మధ్యాహ్నం భగ్గుమంటున్న ఎండలు, సాయంత్రం నుంచి వానలతో ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# అక్రమ జొన్నల నిల్వలు పట్టివేత

**ఇచ్చోడ, మే 2 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మాదాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన జొన్నలను పోలీసులు పట్టుకున్నారు. ఇచ్చోడ ఎస్సై తిరుపతి కి అందిన సమాచారం మేరకు శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మాదాపూర్ గ్రామానికి చెందిన షేక్‌సజ్జద్ అనే వ్యాపారికి సంబంధించిన రేకుల షెడ్డులో సుమారు 500 జొన్నల బ్యాగులు లభ్యమైనట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని రెవెన్యూ, వ్యవసాయ అధికారుల సమక్షంలో పంచనామ నిర్వహించి, వారికి అప్పగించినట్లు తెలిపారు. సదరు వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఇత్తడి వస్తువుల తయారీదారుల ఆర్థిక అభివృద్ధికి చేయూత

ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా



**ఉట్నూర్, మే 2 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత నివ్వడం జరుగుతోందని ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా అన్నారు. ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ కు చెందిన ఫిక్కీఫ్లో లేడీస్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా జిల్లాలో ఇత్తడితో వస్తువులు, బొమ్మలను తయారు చేస్తున్న వారికి చేయూతనిచ్చేందుకు స్థానిక కొమరం భీం కాంప్లెక్స్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన వారు తయారు చేసిన ఇత్తడి వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా తయారీదారులకు పలు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా ఫిక్కీఫ్లో లేడీస్ ఆర్గనైజేషన్ వారు సుమారు 200 వరకు ఇత్తడి వస్తువుల కొనుగోలు కోసం ఆర్డర్ తీసుకున్నారు. సమావేశంలో ఫిక్కీఫ్లో లేడీస్ ఆర్గనైజేషన్ చైర్పర్సన్ ప్రతిభ, సభ్యులు కవిత రెడ్డి, దీప్తి, శీతల్, ఐటీడీఏ జేడీఎం నాగభూషణం పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**ఉట్నూర్, మే 2 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 39 కల్యాణ లక్ష్మీ చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ...సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు

**ఆసిఫాబాద్, మే 2 (ప్రభాత సమాచారం)**
రోజురోజుకు అధికమవుతున్న వేసవి ఉష్ణోగ్ర-తల దృష్ట్యా తెలంగాణ మహిళ, శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు మే 31వ తేదీ వరకు జిల్లాలోని అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ కేంద్రం నుంచి ప్రతిరోజు పౌష్టి-కాహారం పొందుతున్న గర్భిణులు, బాలింతలు, ప్రీ స్కూల్ వయసు పిల్లలకు నెలకు సరిపోయే విధంగా రేషన్ వారి ఇంటికి అందించడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లు, సహాయకులు గృహ సందర్శనలు చేస్తారని తెలిపారు.

